## రుణమాఫీపై కాంగ్రెస్ కాకి లెక్క

రుణమాఫీ పేరుతో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం టోపీ పెట్టింది. రేవంత్‌రెడ్డి సర్కారు చేసిన చీటింగ్‌పై మా ఫైటింగ్ ఆగదు..

70 లక్షల మంది రైతులను మాయమాటలతో మభ్యపెట్టి తడిగుడ్డతో రేవంత్‌రెడ్డి గొంతు కోస్తున్నారు. వందశాతం రుణమాఫీ చేసి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎందుకు ఆందోళన చేస్తున్నారు? రైతుల ఆందోళనలను పక్కదారి పట్టించేందుకే ఈ సీఎం చిల్లరగా అటెన్షన్ డైవర్షన్ ప్రాక్టీస్ చేస్తున్నారు. కానీ మేం అటెన్షన్ డైవర్షన్‌ను పట్టించుకోం. రైతుల కోసమే పోరాటం చేస్తాం. - కేటీఆర్

డిసెంబర్‌లో చెప్పింది.. **రూ.49 వేల కోట్లు**

జనవరికి వచ్చేసరికి.. **రూ.40 వేల కోట్లు**

ఒక్క నెలలోనే రూ.9 వేల కోట్లు ఫట్

జూలై నాటికి .. **రూ.31 వేల కోట్లు**

మరో రూ.9 వేల కోట్లు కోత

బడ్జెట్‌లో ఇచ్చింది **రూ.26 వేల కోట్లు**

మరో 5 వేల కోట్లకు ఎగనామం

చివరికి చెప్పింది.. **రూ.17 వేల కోట్లు**

మళ్లీ రూ.9 వేల కోట్లకు ఎసరు

తీరా రుణమాఫీ అయ్యింది.. **రూ.7,500 కోట్లు**

మళ్లీ రూ.9.5 వేల కోట్లు ఫట్

చెప్పిందేమో రూ.49 వేల కోట్లు.. రుణమాఫీ చేసింది చేసిందేమో రూ.7,500 కోట్లు. అంటే.. ఈ లెక్కన సర్కారు రూ.41,500 కోట్ల రుణమాఫీకి కోతపెట్టింది.

**22 లక్షల మందికే రుణమాఫీ**

మా వద్ద 41.78 లక్షల మంది రైతుల డాటా: తుమ్మల

బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నేతలు పువ్వాడ అజయ్, దాసోజు, గువ్వల బాలరాజు తదితరులు

# మాఫీ చేయని సీఎం.. మాఫీ మాంగో

మొదటిపేజీ తరువాయి...

చేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించాలని లేని పక్షంలో జైల్‌భరోకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇచ్చిన హామీమేరకు రూ.2 లక్షల రుణమాఫీ చేసేంత రైతుద్రోహి ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని తేల్చిచెప్పారు. రైతులకు మద్దతుగా రాష్ట్రంలోని అన్ని మండలకేంద్రాల్లో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు, ధర్నాలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పార్టీ ఎమ్మెల్యేలు, లేనిచోట్ల బీఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని వెల్లడించారు. బుధవారం తెలంగాణభవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 'అధికారంలోకి వచ్చిన రోజే రూ.2 లక్షల రుణమాఫీ అంటూ రేవంత్‌రెడ్డి ఉత్తరకుమార ప్రగల్భాలు పలికారు. ఇప్పటికైనా మేం రుణమాఫీ చేయలేకపోయాం. మా వల్ల కాలేదని చెప్తారని అనుకున్నాం. కానీ, రవ్వంత రుణమాఫీ చేసి కొండంత డబ్బా కొట్టుకున్న సీఎం బండారం 70 లక్షల మంది రైతుల సాక్షిగా బట్ట బయలైంది. వ్యవసాయ మంత్రి రూ.2 లక్షలు మాఫీ చేశాం అన్నారు. కానీ, కొన్ని పత్రికలు రుణమాఫీ పూర్తిగా కాలేదని వార్తలు రాశాయి. జరిగింది రుణమాఫీ కాదు.. పెట్టింది రైతులకు టోపీ. ఎక్కడికక్కడ తెలంగాణవ్యాప్తంగా మాఫీ కాని రైతులు ఆందోళన చేస్తున్నరు. బ్యాంకులను ముట్టడిస్తున్నరు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నరు. రైతులకు రుణమాఫీ చేశామని ప్రభుత్వం చెప్పుకున్నది. కానీ జరిగింది మోసం. రుణమాఫీ జరగలేదు. మాకెందుకు రుణమాఫీ జరగలేదని రైతులు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తున్నరు. రాష్ట్రం రణరంగంగా మారిన పరిస్థితి. ఆదిలాబాద్ జిల్లాలో తలమడుగు మండలంలో బజార్‌హత్నూర్‌లో రైతులపై కేసులు పెట్టి వేధిస్తున్నరు. ఏ పార్టీ ప్రేరేపించకుండా రైతులు ఆందోళన చేస్తున్నరు. రుణమాఫీ జరగలేదని ఆందోళన చేస్తే ఏడేండ్ల జైలుశిక్ష పడేలా సెక్షన్ 189, సెక్షన్ 126, సెక్షన్ 223 కింద కేసులు పెట్టి రైతులను వేధిస్తున్నదీ ఈ ప్రభుత్వం. రైతుల మీద నాన్‌బెయిలబుల్ కేసులు పెడుతున్నది. తక్షణమే రైతులపై పెట్టిన కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి' అని డిమాండ్ చేశారు.

### ప్రతి ఊరిలో ఇదే కథ

'ఇదే కథ ప్రతి ఊరిలో ఉన్నది. రుణమాఫీలో పాస్‌బుక్‌లో పేర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపన్ను దాఖలు చేయటం, రేషన్‌కార్డు వంటి కారణాలు చెప్పి అనేక కుంటిసాకులతో ఈ ప్రభుత్వం ఆంక్షలు పెడుతున్నది. రుణమాఫీకే ఇన్ని సాకులు చెప్తున్న ప్రభుత్వం రైతుభరోసాకు ఇంకా ఎన్ని ఆంక్షలు పెడుతుందో! ఇది మోసకారుల ప్రభుత్వం. దగా ప్రభుత్వం. తొలుత రూ.49,500 కోట్లతో మొదలైన రుణమాఫీ ప్రక్రియ ఈ రోజు 7,500 కోట్లకు చేరింది. ఈ ప్రభుత్వం దీంతోనే రుణమాఫీని ముగించే కుట్ర చేస్తున్నది. డిసెంబర్‌లో రుణమాఫీకి రూ.49 వేల కోట్లు అయితది అన్నరు. జనవరిలో రూ.40,000 కోట్లు.. జూలై వచ్చేసరికి రూ.31 వేల కోట్లకు చేరింది. బడ్జెట్‌కి వచ్చే సరికి రూ.26 వేల కోట్లు.. చివరికి 17 వేల కోట్లు అని చెప్పి.. ఇప్పుడు 7,500 కోట్లు మాత్రమే రైతులకు అందించారు' అని కేటీఆర్ ఫైరయ్యారు.

### సీఎం, మంత్రులకు సయోధ్య లేదు

రుణమాఫీ విషయంలో సీఎంకు, మంత్రులకు అసలు సయోధ్యే లేదని, మనిషికో మాట మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 'రూ.2లక్షల రుణమాఫీ చేశామని సీఎం చెప్తున్నరు. కానీ, వ్యవసాయ శాఖ మంత్రి మాత్రం ఇంకా రుణమాఫీ కావాల్సి ఉందంటారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రూ.12,000 కోట్లు ఇంకా ఇవ్వాల్సి ఉందంటున్నారు. రూ.7.5 వేల కోట్లు మాత్రమే రైతుల ఖాతాలకు చేరిందని ఉపముఖ్యమంత్రి భట్టి చెప్తున్నారు. రుణమాఫీ ఒట్టిదే అని మంత్రుల మాటలతో తేలిపోయింది. అసలు ఈ ప్రభుత్వానికి రుణమాఫీపై స్పష్టత ఉన్నదా? లేదా? రైతులకు ఇచ్చింది ఎంతో కనీసం ప్రభుత్వానికి, మంత్రులకు తెలుసా? లేదా?' అని నిలదీశారు. ఈ సందర్భంగా సీఎం, మంత్రులు రకరకాలుగా మాట్లాడిన వీడియోలను మీడియాకు చూపించారు. 'సాంకేతిక అంశాల ఆధారంగా రుణమాఫీ జరగలేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్తున్నరు. సాంకేతిక కారణాలు ఏమీ లేవు. రుణమాఫీ ఎగ్గొట్టేందుకే ఇలా సాకులు చెప్తున్నరు. రుణమాఫీ చేసింది పావు శాతం. కానీ రైతులను వంద శాతం మోసం చేశారు' అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

### కొడంగల్‌లోనే రుణమాఫీ కాలె

సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లోనూ రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా కాలేదని కేటీఆర్ చెప్పారు. రుణమాఫీపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపామని, సీఎం నియోజకవర్గం కొడంగల్ నుంచి సమాచారం తెప్పించామని వెల్లడించారు. 'కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి ఉమ్మడి మండలంలో మొత్తం ఐదు బ్యాంకులు ఉన్నాయి. రెండు ఎస్బీఐ, రెండు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకులు, ఒక మహబూబ్‌నగర్ డీసీసీబీ బ్యాంకు ఉన్నాయి. ఈ ఐదు బ్యాంకుల పరిధిలో మొత్తం 20,239 మంది రైతులకు ఖాతాలు ఉన్నాయి. వీరిలో 8,527 మందికి మాత్రమే మూడు విడతల్లో పాక్షికంగా రుణమాఫీ అయింది. సీఎం నియోజకవర్గం కాబట్టి కొంత ఎక్కువ మందికి రుణమాఫీ జరిగిందేమో! రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలో ఇంతకంటే తక్కువ మందికే రుణమాఫీ అయ్యి ఉంటుంది. కానీ, సీఎం రేవంత్‌రెడ్డి 100 శాతం రుణమాఫీ అయ్యిందని ఉదరగొడుతున్నరు. భక్తిమల్లలో 988 మంది, బుజ్జారంలో 579 మంది, మిర్జాపూర్‌లో 641 మంది, ఆమ్లికుంటలో 528 మంది.. ఇలా 26 గ్రామాల్లో 20,239 మంది రైతులకుగాను 8,527 మందికే రుణమాఫీ అయ్యింది. '70 లక్షల మంది రైతులను రేవంత్ మభ్యపెట్టి తడిగుడ్డతో గొంతు కోస్తున్నారు. వందశాతం రుణమాఫీ చేసి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎందుకు ఆందోళన చేస్తున్నారు? ఈ రైతుద్రోహి ప్రభుత్వాన్ని వెంటాడుతాం, వేటాడుతాం. మొదటి అడుగుగా రైతు ధర్నాతో ప్రారంభిస్తాం. రైతు రుణమాఫీ చేయలేని సన్నాసులమని ఈ ప్రభుత్వం ఒప్పుకోవాలి. రుణమాఫీ జరిగేదాకా కాంగ్రెస్‌ను వెంటాడుతాం. రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు. సీఎస్ శాంతికుమారిని కలిసి విన్నవిద్దాం' అని పేర్కొన్నారు.

### రుణమాఫీ పూర్తిగా ఎప్పుడు చేస్తారో చెప్పాలి

'కాంగ్రెస్ డ్రామాలు ఇక నడవవు. రుణమాఫీ పూర్తిగా ఎప్పుడు చేస్తారో చెప్పాలి. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలన్నందుకు సీఎం మాట్లాడిన బజారు భాషకు వ్యతిరేకంగా తెలంగాణ తల్లి విగ్రహానికి లేదా పోస్టర్‌కు పాలాభిషేకం చేసి ధర్నాలు ప్రారంభించాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేస్తున్నా. ఈ మూర్ఖుడిని క్షమించాలని తెలంగాణ తల్లిని వేడుకోండి. ఎలాంటి ఆంక్షలు లేకుండా ఎప్పటిలోగా రుణమాఫీ చేస్తారో ఈ ప్రభుత్వం చెప్పాలి' అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### రైతు యాదగిరే సాక్ష్యం

కేటీఆర్ మీడియా సమావేశంలో రైతు యాదగిరి ఉదంతాన్ని ప్రస్తావించారు. 'బొమ్మరాస్‌పేట మండలం ఎరుపుమల్లకు చెందిన కోట యాదగిరి కుటుంబానికి రుణమాఫీ కాలేదు. రేషన్‌కార్డులో పేరు ఉన్న కుటుంబంలో ఒక్కరికే కాకుండా అందరికీ రుణామాఫీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. బొమ్మరాస్‌పేట ఎస్బీఐలో యాదగిరికి 1.60 లక్షల రుణం, భార్య శారదకు 1.60 లక్షలు, పెద్ద కొడుకు అశోక్‌కు 1.84 లక్షలు, చిన్న కొడుకు అభిలాష్‌కు 1.50 లక్షలు రుణం ఉన్నది. కుటుంబంలో ఒకరికి తొలుత చేసి తర్వాత అందరికీ రుణమాఫీ చేస్తామని రేవంత్ చెప్పారు. కానీ, నేటికీ వారికి మాఫీ కాలేదు' అంటూ ఖాతాల వివరాలను మీడియాకు అందజేశారు. సీఎం మాటలన్నీ మోసాలేనని ఇక్కడే అర్థమవుతున్నదని, సీఎం సొంత నియోజకవర్గంలో రైతులకు జరిగిన మోసమిదని మండిపడ్డారు.

## లోకం పోకడ

రుణాల మాఫీ కాదు, దారుణాల మాఫీ కూడా పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేద్దాం!

## పాపాత్ముడు రేవంత్‌ను క్షమించు! తెలంగాణ ప్రజలపై దయ ఉంచు!!

మొదటిపేజీ తరువాయి...

రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ.49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్‌లో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ.40 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. క్యాబినెట్‌లో నిర్ణయించిన రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. మొన్నటి బడ్జెట్ కేటాయింపుల్లో రూ.26 వేల కోట్లకు కుదించారు. ఆగస్టు 15న రుణమాఫీ పూర్తయిందని చెప్పి రూ.17 వేల కోట్లన్నారు' అని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఒకవైపు రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెప్తుంటే, మరోవైపు మంత్రులు కాలేదని అంటున్నారని పేర్కొన్నారు. రుణమాఫీ పూర్తిగా జరగలేదని, మిగిలిన రూ.12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించగా, 17 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్తున్నారని గుర్తుచేశారు. ఇందులో ఎవరి మాట నిజమో తెలియక, రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకులు, కలెక్టరేట్ల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీసేందుకు గురువారం ఆలేరులో నిర్వహించే ధర్నాలో పాల్గొంటానని హరీశ్‌రావు తెలిపారు. రైతలందరి పక్షాన ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడుగుతామని చెప్పారు.

## రుణమాఫీలో అనేక కొర్రీలు

- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 21: కాంగ్రెస్ సర్కార్ రైతులకు తీరని ద్రోహం చేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రుణమాఫీలో అనేక లోపాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన ఆందోళన వ్యక్తం చేశారు. ఏ గ్రామంలో చూసిన రుణమాఫీ కాని రైతులే ఎక్కువ ఉన్నారని తెలిపారు. వారంతా రోజూ బ్యాంకులు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరిగినా సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదని విమర్శించారు. రుణమాఫీపై ప్రభుత్వం అనేకసార్లు మాట మార్చిందని దుయ్యబట్టారు. కేసీఆర్ ప్రభుత్వం లక్షలోపు రుణాన్ని 36 లక్షల మందికి మాఫీ చేస్తే కాంగ్రెస్ సర్కార్ రెండు లక్షల రుణ మాఫీ అని మోసం చేసి కేవలం 22 లక్షల మందికి మాత్రమే చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ జరగని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్టు ఆమె తెలిపారు.

## త్వరలో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ: భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం, ఆగస్టు 21: త్వరలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను ఖరారు చేసి, భూమిపూజ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని, అందుకు అందరినీ ఉరికిస్తామని, నిమిషం సమయం కూడా వృథా చేయబోమని చెప్పారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ.. జమలాపురం గ్రామాన్ని రాష్ట్రానికే వన్నె తెచ్చే పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టూరిస్టులు రెండు రోజులపాటు జమలాపురంలో గడిపేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమకాల్వ నుంచి అధికారికంగా తూము ఏర్పాటు చేయించి జమలాపురం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మారుస్తామని తెలిపారు.

## నీటిలభ్యత ఆధారంగానే రీడిజైన్

- పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విశ్రాంత ఈఎన్సీ

హైదరాబాద్, ఆగస్టు 21 (నమస్తే తెలంగాణ): వ్యాప్కోస్ అందించిన సర్వే, నీటి లభ్యత గణాంకాల ఆధారంగానే ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును రీడిజైన్ చేశామని విశ్రాంత ఈఎన్సీ మురళీధర్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కోసం ప్రభుత్వం నియమించిన కమిషన్‌కు నేతృత్వం వహిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ బుధవారం విచారణ చేపట్టారు. ఇప్పటివరకు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజినీర్లు, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులు, ప్రైవేట్ వ్యక్తుల నుంచి అఫిడవిట్ల రూపంలో వివరాలను సేకరించారు. తాజాగా వాటిపై బీఆర్కేభవన్‌లోని కమిషన్ కార్యాలయంలో క్రాస్ ఎగ్జామినేషన్‌ను ప్రారంభించారు. అందులో భాగంగా విశ్రాంత ఈఎన్సీ మురళీధర్‌ను బుధవారం విచారించారు.

# 'మాఫీ' సగమే.. ఇది మంత్రి మాటే

## 42 లక్షల రైతుల్లో.. 22 లక్షల మందికే.. రుణ రైతులు మొత్తం 41.78 లక్షల మంది

## మరో 20 లక్షల మందికి మొండి'చెయ్యే'.. రుణమాఫీపై మంత్రి తుమ్మల కుండబద్దలు

- నాడు మొత్తం రైతులని చెప్పి, ఇప్పుడు సన్న చిన్నకారు రైతులంటూ మంత్రి నాలుక మడత
- ఇక 2 లక్షల పైన రుణ రైతుల కథ మొదటికి
- వీరికి నిధులున్నప్పుడే విడతల వారీగా మాఫీ!
- మొన్నటి దాకా ఒకే దఫాలో ఆగస్టు 15న మొత్తం రుణం మాఫీ అంటూ ప్రగల్భాలు
- ఇప్పుడేమో సర్కారు వాయిదాల రాగాలు

హైదరాబాద్, ఆగస్టు 21(నమస్తే తెలంగాణ): ఆగస్టు 15 వరకు ఒకే దఫాలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ హామీ బూటకమని తేలిపోయింది. గడువులోపు రుణమాఫీ పూర్తి చేయలేదని, రైతులకు ఇచ్చిన మాట తప్పామని సొంత పార్టీ మంత్రులే ఒప్పుకొంటున్నారు. తమ తప్పును నిన్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఒప్పుకొంటే నేడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం తమ ప్రభుత్వ తప్పును బయటపెట్టారు. ఆగస్టు 15 వరకు సగం మంది రైతులకే రుణమాఫీ చేశామని కుండబద్దలు కొట్టారు. రుణమాఫీకి అర్హులైన మొత్తం రైతులు 41,78,892 మంది ఉండగా 22 లక్షల మందికే రుణమాఫీ చేసినట్టు స్పష్టంచేశారు. అంటే ఇంకా సుమారు 20 లక్షల మంది రైతులకు ఎగనామం పెట్టామని చెప్పకనే చెప్పారు. రుణమాఫీ కానివారందరికీ పూర్తిచేస్తామని చెబుతున్న మంత్రి, ఎప్పటిలోపు చేస్తారనేది చెప్పలేదు.

### వారికి నిధులున్నప్పుడే!

ప్రభుత్వం రూ.2 లక్షల వరకు అరకొర రుణమాఫీ చేసి చేతులు దులుపుకొన్నది. ఇక 2 లక్షలకు పైన రుణాలున్న రైతులకు మాఫీ ఎప్పుడు చేస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. నిధులున్నప్పుడే వీరికి మాఫీ చేసేలా ప్రభుత్వ తీరు కనిపిస్తున్నది. ఈ రైతులకు సంబంధించి త్వరలో క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని మంత్రి తుమ్మల వెల్లడించారు. నిధులు సమకూరడాన్ని బట్టి మాఫీ చేస్తామని స్పష్టంచేశారు. అంటే ఈ రైతులకు ప్రభుత్వం చెప్పినట్టుగా ఒకే దఫా మాఫీ కాదనేది స్పష్టమైంది. విడతల వారిగానే వీళ్లకూ రుణమాఫీ చేసే అవకాశమున్నది. అసలు క్యాబినెట్ భేటీ అయ్యేదెప్పుడో? చర్చించేదెప్పుడో? నిబంధనలు రూపొందించేదెప్పుడో? రుణమాఫీ చేసేదెప్పుడో? అనే సందేహాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. 2 లక్షలలోపు రుణాలున్న వారి సమస్యలు, 2 లక్షల పైన రుణ రైతుల అంశంపై తుమ్మల స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం.

### మళ్లీ క్యాబినెట్ చర్చ ఎందుకు?

రూ.2 లక్షల పైన రుణాలకు సంబంధించి త్వరలోనే క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై దుమారం రేగుతున్నది. దశలవారీగా మాఫీ చేస్తామనడంపైనా రైతాంగం భగ్గుమంటున్నది. ఇప్పటికే రుణమాఫీ నిబంధనలు రూపొందించి, ఉత్తర్వులు జారీ చేశారని, వాటి ప్రకారం రుణమాఫీ చేసినప్పుడు మళ్లీ క్యాబినెట్ నిర్ణయం ఎందుకనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. క్యాబినెట్‌లో చర్చ, నిబంధనల పేరుతో కాలయాపన చేసేందుకు, ఈ సాకుతో మొత్తంగా రుణమాఫీని తప్పించుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### మాఫీ మాటపై నాలుక మడత

'డిసెంబర్ 9న రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం'.. ఇది అసెంబ్లీ ఎన్నికల ముందు రుణమాఫీపై రేవంత్‌రెడ్డి చెప్పిన మాట! 'ఆరు నూరైనా, తూర్పున ఉదయించే సూర్యుడు పడమర ఉదయించినా ఆగస్టు 15 వరకు రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తాం' ఇది పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కనిపించిన దేవుళ్లందరిపైనా ఒట్టుపెట్టి మరీ రేవంత్ చెప్పిన మాట.. ఇలాఎన్నికల పబ్బం గడుపుకొనేందుకు రేవంత్‌రెడ్డి రుణమాఫీపై అప్పటిమందం హామీ లిచ్చి తర్వాత నాలుక మడతేశారు. ఇచ్చిన హామీపైనా అబద్దాలు చెప్పటం కాంగ్రెస్ మంత్రులకే చెల్లింది. నాడు ఆగస్టు 15 వరకు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పగా ఇప్పుడేమో ఆగస్టు 15 వరకు చిన్న, సన్నకారు రైతులకే రూ.2 లక్షల మాఫీ చేస్తామని చెప్పామని, చేశామని తుమ్మల వెల్లడించడం విస్తుగొలుపుతున్నది. హామీ మేరకు ఆగస్టు 15 వరకు రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ కాకపోవడంతో మంత్రి సైతం నాలుక మడతేశారన్న విమర్శలు వస్తున్నాయి.

# 22 లక్షల మందికే మాఫీ

- మా వద్ద 41.78 లక్షల మంది రైతుల డాటా
- అందరికీ అయ్యే దాకా మాఫీ కొనసాగుతుంది: తుమ్మల

ఖమ్మం, ఆగస్టు 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు పంట రుణాలను మాఫీ చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టంచేశారు. ప్రభుత్వం వద్ద 41,78,892 మంది రైతుల డాటా ఉన్నదని వెల్లడించారు. ఆయా రైతులు సుమారు 40 బ్యాంకులకు చెందిన 5,782 బ్రాంచీల్లో రూ.31 వేల కోట్ల పంట రుణాలు తీసుకున్నట్టు గుర్తించామని తెలిపారు. ఇందులో ఆగస్టు 15 నాటికి రూ.18 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమచేశామని వివరించారు. వీరంతా రూ.2 లక్షలలోపు రుణాలు ఉన్నవారేనని పేర్కొన్నారు. బుధవారం ఆయన ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. బ్యాంకుల తప్పిదాలు, సాంకేతిక కారణాల వల్లనే రుణమాఫీలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. అందరికీ రుణమాఫీ అయ్యే దాకా ఈ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ముందుగా రూ.2 లక్షలలోపు రుణాలు ఉన్నవారికి మాఫీ చేస్తామని తెలిపారు. రూ.2 లక్షలకుపైన రుణం తీసుకున్న వారి విషయంలో ఏమి చేయాలనే అంశంపై క్యాబినెట్‌లో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ రుణాలను కూడా దశలవారీగా మాఫీ చేస్తామని తెలిపారు. అయితే, రూ.2 లక్షలపైన రుణం ఉన్నవారు ఆపై మొత్తం కట్టాల్సి ఉంటుందని, ఆ తరువాతే వారికి మాఫీ పూర్తవుతుందని స్పష్టంచేశారు. తెల్లరేషన్ కార్డు లేకపోయినా అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేస్తామని స్పష్టంచేశారు. అర్హులైన రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

### ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగదు

రుణమాఫీలో ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. ఆధార్ నంబర్‌లో తప్పులు, బ్యాంకు ఖాతాలో తప్పులు సహా ఇతరత్రా ఏమైనా కారణాల వల్ల రుణం మాఫీ కాకపోతే అలాంటి రైతుల కోసం మండల కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారి, గ్రామాల్లో వీవోఏలు, బ్యాంకుల వద్ద అధికారులను ప్రత్యేకంగా నియమించినట్టు తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారులకు దరఖాస్తు అందజేయాలని సూచించారు. అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, కుటుంబాలను నిర్ధారించిన తరువాత ఆయా ఖాతాలకు రుణమాఫీ డబ్బులు చెల్లిస్తామని తెలిపారు.

### ఐదేండ్ల రుణాలు మాఫీ

2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు తీసుకున్న రుణాలనే మాఫీ చేస్తున్నామని తుమ్మల స్పష్టం చేశారు. ఎన్నికల హామీ ఇచ్చిన నాటి నుంచి రుణాలు మాఫీ చేద్దామనే చర్చ క్యాబినెట్‌లో జరిగినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం గత ఐదేండ్లలో రైతులు తీసుకున్న రుణం మొత్తం మాఫీ చేయాలని నిర్ణయించారని చెప్పారు.

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగరలోని రైతులతో కలిసి ఎస్‌బీఐ అధికారితో మాట్లాడుతున్న ఎర్రబెల్లి

# 40 శాతం మందికే రుణమాఫీ

- హరీశ్ సవాల్ భయంతోనే సర్కార్ రుణమాఫీ: మాజీ మంత్రి ఎర్రబెల్లి

పెద్దవంగర, ఆగస్టు 21: రుణమాఫీ 40 శాతం మందికే జరిగిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగరలో రైతులు, బీఆర్